

దుర్భరంగా మారిన ఇటుక బట్టి కార్మికుల బ్రతుకులు

మహబూబ్ నగర్ : దుర్భరంగా మారిన ఇటుక బట్టి కార్మికుల బ్రతుకులని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. శుక్రవారం మహబూబ్ నగర్ టౌన్ పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టి కార్మికులతో సర్వే నిర్వహించారు ఈ సర్వే బొక్కలోనిపల్లి ధర్మాపూర్ పిల్లలమర్రి ప్రాంతాలలో బోయపల్లి ప్రాంతాలలో సర్వే నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ వారు తెలిపారు. ఇటుక బట్టీల దగ్గర పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఇటుక బట్టి కార్మికులతో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు పని చేస్తున్న పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న గుడారాలు వేసుకొని వాళ్ళ జీవనాలు ఇక్కడ గడుపుతున్నారు ఆ గుడారాలలో విశ్వసర్పాలు వచ్చి పిల్లలను వాళ్లను కర్చే ప్రమాదాలు ఉన్నాయని వారన్నారు. ఇటుక బట్టి యజమాన్యులు వాళ్లకు లాభాల కోసమే ఆలోచన చేస్తున్నారు కానీ కార్మికుల యొక్క పరిస్థితులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సి సీఐటీయూ నాయకులు జి రాజ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభం

బాలానగర్ :ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా పి ఆర్‌టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డి ఎన్నికల్లో భాగంగా బాలానగర్ మండల్ లోని జెడ్పీహెచ్ఎస్ , జూనియర్ కళాశాల, కేజీబీవీ గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు పీఆర్టీయూ మండల అధ్యక్షులు దివాకర్ ఆధ్వర్యంలో టిఆర్టి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ జూనియర్ కళాశాల కేజీబీవీ ఏకలవ్య పాఠశాల గురుకులాలు ప్రచారం చేశారు.జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ రెడ్డి, జడ్చర్ల అధ్యక్షుడు సత్య నారాయణ,రాజపూర్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ ,మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందని ఆసరా..!

- దరఖాస్తులు చేసుకొని ఎదురుచూపులు
- విడుదల కాని ఉత్తర్వులు
- ఆందోళనలో వృద్ధులు
- అర్హులయిన ప్రతి ఒక్కరికి ఫించను ఇవ్వాలి
- నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతిధి

రెండు కళ్లు లేవు...వంద శాతం వికలత్వం నాది. నాకు 60 ఏండ్లు ఉన్నాయి. 30 ఏండ్లుగా తెలకపల్లి మండల కేంద్రంలోనే ఉన్నాను. నాకు బార్య పిల్లలెవరూ... లేరు. నాకు ఆధార్, రేషన్, ఓటరు కార్డులు ఏవీ లేవు. ఎవరికిఅడిగినా... పట్టించుకోవడం లేదు. ఊళ్లో అడుక్కోవడం తప్ప వేరే గత్యంతరం లేదని గుబ్బల చంద్రయ్య కన్నీరు మున్నీరవుతున్నాడు.

రెండు రెక్కలు తప్ప ఇతర ఆస్తులేవీ లేవు.నాలుగేళ్ల క్రితం నాభర్త శ్రీశైలం చనిపోయాడు. విడో ఫించను కోసం దరఖాస్తు చేసుకున్నాను.భర్త కోల్పోయి ముగ్గురు పిల్లలను పోషించలేక కటిక దరిద్రం అనుభవిస్తున్నాను. రోజు కూలీ పనులు చేసుకొంటుబతకతున్నాను. నాలుగు ఏళ్ల క్రితం ఫించను కోసం దరఖాస్తు చేసుకున్నాను. మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాను. అయినా... ఎవరూ... పట్టించుకోవడం లేదని తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన ఎర్కలి శ్రీశైలం భార్య లక్ష్మి తన బాధను వ్యక్తం చేస్తోంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు మూడున్నర లక్షల మందికి ఆసరా ఫించన్లు ఇస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 89,147 మందికి ఆసరా ఫించన్లు అందుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం ఇంకా 12 వేల మందికి కొత్తగా ఫించన్లు అందాల్సి ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,06,745 మందికి ఫించన్లు వస్తున్నాయి. ఈజిల్లాలో ఇంకా 19 వేల మంది ఆసరా ఫించను కోసం దరఖాస్తు చేసుకున్నారు. గద్వాల జిల్లాలో 64,540 మంది ఫించను దారులు ఉన్నారు. ఇక్కడ కొత్తగా 13వేల మంది ఫించను కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారు. నారాయణపేట, వనపర్తి జిల్లాలో లక్షన్నర మందికి ఫించను వస్తున్నాయి. ఇక్కడ 24 వేల మంది పించను కోసం ఎదురుచూస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పించను మంజూరు చేయడంలో అలసత్వం వహిస్తున్నారు. మూడు నెలల క్రితం కొత్తవారిని దరఖాస్తు చేసుకోమం చెప్పారు. నాలుగేళ్లుగా దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద కొత్త వృద్ధులు, విడోలు, ఒంటరి మహిళలతో పాటు గౌడ, చేనేతవారికి పించన్లు అందజేయాలని పలువురు కోరుతున్నారు. కటిక దరిద్రం అనుభవిస్తున్న కుటుంబాలు జిల్లాలో అనేకం ఉన్నాయి. ఇప్పటికీ ఉమ్మడి జిల్లా నుండి 10 లక్షల మంది వలసలు పోతున్నారు. ఇటువంటి కుటుంబాల నుంచి ఫించను దరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే ఆసరా అందజేయాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

57 ఏళ్లకే ఆసరా ఇస్తామన్న పాలకుల మాటలు నీటిమూటలయ్యాయి. ముఖ్యంగా 60 ఏండ్లు దాటి వంద శాతం వికలాంగులైనా... ఆసర రావడం లేదు. రెక్కల కష్టం చేసి ఒంట్లో సత్తువ మొత్తం కోల్పోయిన వృద్ధులకు ఆసరా కోసం తెలంగాణ ప్రభుత్వం ఆసరా పేరుతో బరోసా కల్పించింది. కొడుకులు, కోడళ్లు ఉండి ఇతర ప్రాంతాలకు వలస పోగా వృద్ధులు ఇంటివద్దనే ఉండే వారు కొందరయితే... తను కనుకున్న పిల్లలను పోషించలేక వారు మరికొందరు ఉన్నారు. మరికొందరయితే... 60 ఏళ్లు పైబడినా... నేటికి ఓటరు, ఆధార్, రేషన్ కార్డులు లేవు. వారున్నారంటే పేదల పరిస్థితి ఎంత దయనీయంగా అర్థం చేసకోవచ్చు. వీరు వృద్ధులను కనీసం పోషించలేక దయనీయ స్థితిలో ఉన్నారు. తెలకపల్లి మండల కేంద్రంలో గుబ్బల చంద్రయ్యకు 60 ఏళ్లు ఉంటాయి. ఇతను సొంతూరు బల్మూరు మండలం జింకుంట గ్రామం. ఇతడికి దిక్కెవరూ లేరు. ఒక తమ్ముడు ఉంటే పొట్ట చేత పట్టుకొని పట్నం వలస పోయారు. 40 ఏళ్లుగా చెంద్రయ్య తెలకపల్లి మండల కేంద్రంలోనే ఇళ్లిల్లు తిరిగి అడుక్కొని ఇల్లు లేక బస్టాండులో ఉంటున్నారు. బర్తలు చనిపోయిన వారు, ఒంటరి మహిళలు, వికలాంగులు ఇలా అనేక మంది ఫించను కోసం దరఖాస్తులు చేసుకన్నారు. నాలుగేళ్ల క్రితం దరఖాస్తులు చేసుకొని ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.వీరంతా ఫించన్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

అర్హులన ప్రతి ఒకరికి ఆసరా అందజేయాలి.

జిల్లాలో చాలా మంది ఫించనుకోసం దరఖాస్తులు చేసుకున్నారు. అధికారుల విచారణ సైతం పూర్తయ్యింది. నాలుగేళ్లుగా ఆసరాకోసం ఎదురు చూస్తున్నారు. వృద్ధాప్య సమయంలో వచ్చే ఫించను రాక అనేక మంది వృద్ధులు విడోలు, వంటరి మహిళలు ఆకలితో చపోతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 57 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తికి ఆసరా పథకం అమలు చేయాలి. లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేపడతాం.

– వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్ జిల్లా

రాష్ట్రంలో తొలి అక్రిడిటేషన్ పొందిన టీ హబ్



మహబూబ్ నగర్ : దాదాపు 50కి పైగా అన్ని రకాల ఆధునాతన వైద్య పరీక్షలను ఉచితంగా చేసేందుకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ (టీ హబ్)కు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అక్రిడిటేషన్ రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సకల వైద్య పరీక్షల కేంద్రం టీహబ్ కు జాతీయ అక్రిడిటేషన్ లభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి వైద్యులు, సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రామకృష్ణ ఇంచార్జ్ డిఎంహెచ్వో డా. భాస్కర్, ఆర్ఎంవోలు డా. లక్ష్మణ్, డా. ప్రసన్న, టీ హబ్ మోడల్ ఆఫీసర్ డా. సృజన, పెథాలజిస్ట్ అరుణ, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, పాల్గొన్నారు.

రుణాలు వేగవంతంగా ఇవ్వండి : కలెక్టర్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

బ్యాంకుల సహకారంతో అమలు చేసే వివిధ పథకాల కింద ఇవ్వనున్న రుణ సౌకర్యాన్ని జాప్యం లేకుండా వేగవంతం చేసి రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జీ. రవినాయక్ కోరారు . శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022- 23 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో 2951.42 కోట్లు పంట రుణాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు బ్యాంకులు 1002.89 కోట్ల రూపాయల పంట రుణాలు ఇచ్చాయని,తక్కిన పంట రుణాల పంపిణీని వేగవంతం చేడి రైతులకు రుణాలిస్తే మేలు కలుగుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ కాలపరిమితి రుణాలు, వ్యవసాయ మౌలిక వసతుల కల్పన వంటి రుణాలు అన్ని కలుపుకొని మొత్తం వ్యవసాయ రంగానికి నిర్దేశించిన 4029.66 కోట్ల రూపాయల రుణ లక్ష్యాన్ని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొత్తం ప్రాధాన్యత రంగం కింద బ్యాంకుల ద్వారా ఇచ్చే 4755.50 కోట్ల రూపాయల రుణాలను ఇవ్వాలని అన్నారు. రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లించే లోన్లపై వ్యవసాయ అధికారులు బ్యాంకు అధికారులు సమన్వయంతో రైతు వేదికల ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. . సమావేశంలో పీఎం ఈ జీపీ,.ఎస్‌టీ డీఆర్డీవో ,మెప్మా ద్వారా బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న పాతక్షల గ్రౌండింగ్ తో పాటు, బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ ,స్ట్రీట్ వెండర్స్ రుణాలు, తదితర అంశాలపై సమీక్షించారు. స్థానిక సంస్థలు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు ,ఆర్బీఐ ఎల్డిఓ అనిల్ కుమార్ ,ఎస్బీఐ ఏజీఎం శ్రావణ్ కుమార్ రెడ్డి ,నాబార్డు డీడీయం ఎం వీ ఎస్ ఎస్ శ్రీనివాస్, డీసీసీ బీసీఈఓ లక్ష్మయ్య, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

పేదలకు అద్భుతమైన పథకం ఆయుష్మాన్ భారత్



నవతెలంగాణ మిడ్జిల్

తెలంగాణ రాష్ట్రంలో పేదల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి అన్నారు. గురువారం మండలంలో కంచన పల్లి గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజా గోష బీజేపీ భరోసా కార్నర్ కార్యాక్రమ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి బిజెపి మహిళా నాయకురాలు బాలా త్రిపుర సుందరి , బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్, గ్రామ ఉపసర్పంచ్ శేఖర్ జిల్లా బిజెపి ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉడుతా నాగరాజు మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహిత్ రెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షులు నాగేష్, వెంకట్ రెడ్డి ,రవీందర్ గౌడ్, భూత్ అధ్యక్షులు మహేష్ బిజెపి నాయకులు బాలన్న నరేష్ గొడుగు శివ వెంకటేష్ అశోక్ శీను భాస్కర్ మల్లేష్ శ్రీకాంత్ శివ శంకర్ మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు పండ్లు,నీళ్ల బాటిళ్లు పంపిణీ

జడ్చర్ల : శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు కోడుగల్ యాదయ్య శివస్వాములకు శివభక్తులకు పండ్లు, వాటర్ బాటిళ్లు, మందులను పంపిణీ చేశారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా వటవర్ల పల్లిలో పాదయాత్రగా వెళ్తున్న శివ స్వాములకు దాదాపు 5000 మంది భక్తులకు పండ్లు నీళ్ల బాటిల్స్ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తూ కాళ్లకు గాయాలు. బొగ్గలు. నొప్పులు, జ్వరం. సర్ది గ్యాస్ ఫామ్ వచ్చిన వారికి ప్రథమ చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ప నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి వతవర్ల గ్రామ సర్పంచ్.చత్రు నాయక్, బీఆరెస్ పార్టీ అధ్యక్షులు, వెంకట్ పతి నాయక్, కొంగలి నాగరాజు.కుర్వగడ్డపల్లి వెంకటేష్, అశోక్ గౌడ్, బాలు. ప్రవీణ్,శ్రీకాంత్ వార్డ్ మెంబర్, రఘు,డాక్టర్స్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కొత్త నెంబర్లకే ఫిర్యాదు చేయండి :ఎస్సై

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్,మహమ్మదాబాద్ మండలాల ప్రజలు కొత్త నెంబర్లకే ఫిర్యాదు చేయాలని శుక్రవారం మహమ్మదాబాద్ ఎస్సై సైదయ్య తెలిపారు. జిల్లాలోని పోలీస్ సిబ్బందికి ప్రభుత్వం నూతన మొబైల్ నెంబర్లు అందించిందన్నారు.ఈనెల 20 నుండి పాత నెంబర్లు పనిచేయవని,సమస్య ఉంటే,కొత్త నెంబర్లకుఎస్సై ఫోన్ నెంబర్.8712659341, సిఐ ఫోన్ నెంబర్.8712659313కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

వెంకటేశ్వర స్వామి కల్యాణం నాటక ప్రదర్శన

నవతెలంగాణ- గండీడ్

మండలంలోని సల్కర్ పేట్ గ్రామంలో వెంకటేశ్వర కల్యాణం నాటక ప్రదర్శన వెంకటేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో పంతులు చెన్నారెడ్డి రెడ్డిపల్లి సహకారంతో సల్కర్ పేట్ గ్రామంలో ఘనంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కళాకారుల నాటకాలను ఆదరించలేకపోతున్నారన్నారు. దాతల సహకారంతో నాటకాన్ని,చిట్యాల భీమయ్య,వడ్డే మొగులయ్య, చిట్యాల హనుమయ్య, జములయ్య, పెంటయ్య, పకీరయ్య, రమేష్, సిద్దయ్యలు పాత్రను పోషించి నాటకాన్ని విజయవంతం చేశారు.

నూతన గ్రామపంచాయతీ పున:ప్రారంభం

రాజాపూర్ : రాజపూర్ మండలంలోని సింగమ్మగూడ తండా గ్రామ పంచాయితీ లో శుక్రవారం నూత నంగా గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగమ్మగూడ తండా గ్రామ పంచాయితీ కార్యాలయానికి బునాది తవ్వించుటకు ముగ్గు బోసి ప్రారంభించిన స్థానిక సర్పంచ్ సభావాట్ చాంది నరసింహా నాయక్, స్థానిక ఎంపీటీసీ సునీత శ్రీనివాసులు, ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సేవిల్లి, నేజ ,గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు హీర్యా,గోపాల్,వాల్యా,బాసు,నార్య, రమేష్, రాందాస్,రంజిత్, రూప్ సింగ్,రాధ,టాకీ,లక్ష్మన్,నార్య,బల్ రాం,దేవ్యా,బాలకోటి, బాల్యా, శ్రీనివాసులు,రమేష్, బాబ్యా,నారాయణ, రఘు, సర్పంచ్ తనయుడు శ్రీనివాస్ నాయక్ , వివిధ గ్రామాల గెస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

' అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్ '

నవతెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్ మదీనా కళాశాలలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్లో భాగంగా విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం వాటర్ కూలర్ ను ప్రారంభించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని ఉమ్మడి గండీడ్ మండల పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి,చెన్నయ్య, వెంకటయ్య, గోవర్ధన్, రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ ,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, బాధపల్లి మార్కెట్ డైరెక్టర్ కాడయ్యా నాయకులు వెంక రెడ్డి, భాస్కర్, సుకుమారు, మంగలి నరసింహ, నవ్వినా చారి, విజయ్ నాయక్ ,జగన్ గౌడ్ ,సురేష్ మాదిగ, భాస్కర్ నాయక్ ,శ్రీనివాసులు, దేవరాజు, జగన్ గౌడు నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను తెలంగాణ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్ల యాదయ్య దారంగుల లక్ష్మణ్ , మేస్త్రి కృష్ణయ్య,వీరేష్,నరసింహ, టీటిగుట్ట , లక్ష్మణ్, శీను,యాదయ్య,శేఖర్ పాల్గొన్నారు.

బాలానగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు రాజాపూర్ బాలానగర్ మండలకేంద్రాలలో ఉదయం జాతీయ రహదారి ప్రక్కన బస్టాండ్ కూడలీ వద్ద టీఆర్ఎస్ మండల నాయకులు చంద్రశేఖరరావు జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి. జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు. మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, గుడిసెల యాదయ్య డైరెక్టర్లు , కార్యకర్తలు , సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

రాజాపూర్ :మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ పెరుతో ఉన్న కేక్ కట్ చేసి కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ డీసిఎం ఎస్వైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ జెడ్పీటీసీ కాత్రావత్స్ మోహన్ నాయక్ ఎంపీపీ మైపాల్ రెడ్డి నాయక్,సర్పంచ్ బాచిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సిములు. కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, పార్టీ ప్రధాన నరహరి,కో ఆప్షన్ అల్తాఫ్,యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరాంరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు యాదగిరి, ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్ ఏ ఎంసీ డైరెక్టర్ లు తిరుపతయ్య, మల్లేష్ గౌడ్, సత్తయ్య, కిషన్ జిబిమాగాళ్ల నర్సిములు నాయకులు అల్ వింగ్ అధ్యక్షులు పండు శేఖర్ యాదవ్ నాయక్,జంగయ్య, ఫయాజ్ ,రాజు నాయక్, నాయకులు శంకర్, మోగిలి మైపాల్, ముస్తఫా, నవీన్,రాజు భాస్కర్ నాయక్,వెంకట్ రాథోడ్, లక్ష్మయ్య, రాములు,రాజుసర్పంచ్ లు ఎంపీటీసీ లు ,
నాయకుల్సు, కార్యకర్తలు పాల్గొన్నారు.







స్మశాన వాటికలో దహన సంస్కారం

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ శ్మశాన వాటికల్లు ఒక్కొక్కటిగా అందు బాటులోకి వస్తున్నాయి. బుధవారం గ్రామ పంచా యతీ దివిటిపల్లీ లో మొట్టమొదటి గా వైకుంఠ దామములో దహన సంస్కారాలు నిర్వహించారు. కార్యక్రమంలో దివిటిపల్లి సర్పంచ్ జరీనా బేగంపాల్గొన్నారు.

జాతర వాల్ పోస్టర్ల విడుదల

మిడ్జిల్ : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో గత 27 సంవత్సరాలుగా ఎంతో అంగరంగ వైభవంగా ఆంజనేయశివపార్వతుల 27వ వార్షికోత్సవం జాతర సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం హైదరాబాదులో పాలమూరు ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి , జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సీ లక్ష్మారెడ్డి, జడ్చర్లబీఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యు రెడ్డిలు విడుదల చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బేవిని పాండు, డైరెక్టర్ బాకారం వీరా రెడ్డి, యాదవ సంఘం జిల్లా డైరెక్టర్ ఎల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ వేముల అధ్యక్షులు కేంగురి ఆంజనేయులు, బీఆర్ఎస్ సోషల్ మీడియా మిడ్జిల్ మండల అధ్యక్షుడు మంద భీమ్ రాజ్, బీఆర్ఎస్ మిడ్జిల్ ,రాజా పూర్ యువత అధ్యక్షులు బంగారం,వెంకటేష్, పాల్గొన్నారు.

ఏటీఎంల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

మహబూబ్ నగర్ : జిల్లాలో బ్యాంకులు, ఏటీఎం సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు అల్లారం ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ఆఫీస్ నందు, మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని బ్యాంకు అధికారులతో భద్రతాపరమైన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎం సెంటర్ల నందు నాణ్యత గల సీసీ కెమెరాలు, అలారం సిస్టం బ్యాంకు వెలపలా, లోపల అమర్చాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ ,బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



పట్టణాలతో సమానంగా పల్లెల అభివృద్ధి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి : పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పట్టణాలతో సమానంగా పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ మందిరంలో పల్లె ప్రగతి కార్యక్రమంపై శుక్రవారం సమీక్ష నిర్వహించి, హరితహారం నర్సరీలు ఇతర కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులు హరితహారం, నర్సరీ, బృహత్పల్లె ప్రకృతి వనాలు, ఉపాధి కూలీలు, ఎన్ ఎంఎంఎస్ యాప్, ఎస్ బి ఎం అమృత్సర్ ఓవర్ గుడ్ గవర్నెన్స్‌పై చర్చించారు. హరితహారం, నర్సరీ కార్యక్రమాలపై మాట్లాడుతూ ఎండాకాలంనర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని అధికారు లను ఆదేశించారు. ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో శానిటేషన్ పనులు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీసీఈఓ శ్రావణ్ కుమార్, డీఆర్డీవో నరసింహులు,,డీపీఓ సురేష్, మల్లికార్జున్ ఎంపీడీవోలు, ఏపీ వోలు, పంచయతీ సెక్రటరీలు, టీ ఏ ఎస్ లు, ఎఫ్ ఏఎస్ లు పాల్గొన్నారు.

టెన్నీస్ కోర్టు ప్రారంభం



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ స్టేషన్ రోడ్డు వద్ద బీజేపీ క్యాంపులో పాత వికాస్ కాలేజీ దగ్గర టెన్నీస్ కోర్టును మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికు మార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ టెన్నీస్ కోర్టును క్రీడాకారులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెన్నీస్ క్రీడాకారులు ,బీఆర్ఎస్ నాయకులు , వార్డు కౌన్సిలర్ ఫోషన్నలు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను సన్మానించారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ దవాఖానల్లో పండ్ల పంపిణీ
- కేక్ కటింగ్, ఆలయంలో పూజలు
- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

వనపర్తి : వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు.. వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ 69వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహి ంచారు. వనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మునిసిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. బీ అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్లో కేక్ కట్ చేసి ఆకాశంలోకి బెలూన్లు వదిలారు. వనపర్తిలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ లో రైతులు, హమాలీలు,చాటకూలీల మధ్యలో ఉలువలు, పల్లీలు, ఉ ప్పుతో అలంకరించిన చిత్రపటం దగ్గర మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ లక్ష్మయ్య, గొర్ల కాపరుల సంఘ ం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఎండీ రహీం, మార్క్ ఫైడ్ డైరెక్టర్ విజయ్, బీ అర్ ఎస్ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, యూత్ అధ్యక్షుడు గిరి, కౌన్సిలర్ లు పాకనాటి కృష్ణ, ఎల్ ఐ సి కృష్ణ, నందిమల్ల శ్యామ్, గులాం ఖాదర్, పెండెం నాగన్న, సమద్, బండారు కృష్ణ, డేనియల్, శివ శంకర్, సుబ్బు, పసుల బాలకిష్టి, చీర్ల శ్రీను, బాబు నాయక్ నందు, శివ గౌడ్ జీవీప్రశాంత్, సాయి లీలా, ప్రేమనాథ్ రెడ్డి జోయెబ్, ఇమ్రాన్, పాషా స్టార్ రహీం , బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 69వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా గుడి దగ్గరకు వెళ్లి కేసీఆర్ సుఖసం తోషాలతో జీవించాలని సాయిబాబాను ప్రార్థించారు. అనంతరం అతిథి గృహం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్ర మంలో మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ, పోషన్న ,మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని,టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యా దవ్, బీఆర్ఎస్ అధ్యక్ష,కార్యదర్శులు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తకోటలో..

సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కానాయపల్లి, కని మెట్ట, అప్పరాల, కొత్తకోట పట్టణంలోని బుడగ జంగల కాల నీలో వేడుకలు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, కొత్తకోట మున్సి పల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్, ఎంపీపీ గుంత మౌనిక, ఉమ్మడి జిల్లాల డీసీబీఐ డైరెక్టర్, కొత్తకోట సింగిల్ విండో చైర్మన్ వంశీదర్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా మైనోద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, పద్మ అయ్యన్న, చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి, హోటల్ రాములు యాదవ్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహెసీన్ వహీద్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ జేసీబీ భాస్కర్, మాజీ వార్డు సభ్యులు సుభాష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, రావుల గోపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, వడ్డే రాములు, కుర్మయ్య, లక్ష్మీనా రాయణ, బుడగ జంగం గణేష్, శంకర్, వికాస్,బీఆర్ఎస్ జేసీబి అరుణ్, బీఆర్ఎస్ ఉద్యమ నేత నాగేష్ రెడ్డి, మహేష్, పట్టణ మైనారిటీప్రధానకార్యదర్శి ఎండీ షకీల్ పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

మండలంలోని కొప్పునూరు గ్రామంలో బీఆర్ఎస్ అధ్యక్షులు దేగశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎం కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహి ంచిన టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేసీరెడ్డి వెంకటరమణమ్మ, కొప్పు నూరు సర్పంచు నంది కౌసల్య , ఎంపీటీసీ తగరం లక్ష్మి , ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలే ంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి బీఆర్ఎస్ మం డల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ క్షీరాభిషేకం చేశా రు . అనంతరం మిఠాయి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా గర్భిణీలకు , బాలింతలకు డాక్టర్ వంశీకృష్ణ పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, డైరెక్టర్ సుధాకర్ రెడ్డి , ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సంపత్‌రావు పల్లి సర్పంచ్ రామేశ్వరరావు, నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, ఎస్ వెంకటయ్య , వేణుమాధవ్ రెడ్డి, మల్లయ్య, రజాక్, శేఖం,డాక్టర్లు రాజశేఖర్, శ్వేత, విజయ్, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేందర్, ఏఎన్ఎం భారతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమరచింతలో..

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను అమరచింత పట్టణ కేంద్రంలో బస్టాండ్ కూడలిలో టీఆర్ఎస్ జండా వద్ద ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగ భూషణంగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఏ రాజు, టీఆంగ్ఎస్‌మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్‌లు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం డీఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు పురపాలక కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదినాన్ని వేడుకలను జరుపుకున్నారు.పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, రోగు లకు పండ్లు, బ్రెడ్లపంపిణీ చేశారు. అనంతరం హాస్పి టల్ ఆవరణలో మొక్కను నాటారు. సాయి బాబా దేవాలయం వద్ద సీఎం జన్మదినం సందర్భంగా కేసీఆర్ పేరు మీద పూజ లు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సి లర్లు ఎల్లారెడ్డి, గోపిబాబు, కో ఆప్షన్ సభ్యులు ముస్తాక్, సంతోష్,భారతి, జయసింహ రెడ్డి, మేకల ఎల్లయ్య , మజీ ద్, కిషోర్, మహేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి , గోవర్ధన్ రెడ్డి, బస్వ రాజు గౌడ్, బాలక్రిష్ణ, వైద్యాధికారుల బృందం పాల్గొన్నారు.



వనపర్తిలో..



వీపనగండ్లలో..



ఆత్మకూర్‌లో..



కొత్తకోటలో..



అమరచింతలో..



పెబ్బేరులో..



చిన్నంబావిలో..

మానవ మనుగడకు మొక్కలే ఆధారం : కలెక్టర్



వనపర్తి : మానవ మనుగడకు మొక్కలే ఆధారం అని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం వాటర్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ బంగ్లా పరిసరాలలో ఉన్న మొక్కలకు కలెక్టర్ నీరు పట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించి మానవ మనుగడకు తోడ్పాటు అందించాలన్నారు.రోజు ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పట్టించి మొక్కలను సంరక్షిం చాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ధర్నా



వనపర్తి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట బయట నుంచి శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది మాట్లాడుతూ.. ప్రస్తుతం జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రాక్టికల్ నిర్వహిస్తున్నారన్నారు. విద్యుత్ అధికారులు గురువారం కళాశాలకు వచ్చి విద్యుత్ సౌకర్యాన్ని తొలగించి మీటర్లను తీసివేశారన్నారు. విద్యుత్ సౌకర్యాన్ని తొలగించడం ఏంటని ప్రశ్నించగా ప్రిన్సిపాల్ తొలగించమని దరఖాస్తు పెట్టుకున్నారని అందుకే తొలగి స్తున్నామని అధికారులు సమా ధానం ఇచ్చారని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ చేయాలంటే విద్యుత్ తప్పనిసరి అవసరమని, విద్యుత్‌లేకుండా ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పంది ంచి న్యాయం చేయాలన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించ కపోతే పెద్దఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయ కులు అశోక్, మల్లేష్, కృష్ణ, అజయ్, రఘు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు

ప్రాక్టికల్ చేస్తున్న విద్యార్థులకు ఆటంకం కలిగించకుండా విద్యుత్ సౌకర్యం యధావిధిగా కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేసిన తరుణంలో ప్రిన్సిపల్, విద్యుత్ అధికారులతో మాట్లాడి కళాశాల టైంలోనే విద్యుత్ సదుపాయని కల్పించారని జిల్లా కార్యదర్శి తెలిపారు. విద్యుత్ సౌకర్యాన్ని కల్పించిన ప్రిన్సిపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



అమరచింత : తొమ్మిదో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి పరిశీలించారు. శుక్రవారం అమర చింత మున్సిపాలిటీ కేంద్రం లోని 9వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి మా ట్లాడారు. సీసీరోడ్డు పనులను నా ణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయన వెంబడి బీఆర్ఎస్ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

వైఎస్సార్‌టీపీ బలోపేతానికి కృషి చేయాలి

- రాష్ట్ర యువజన విభాగం చీఫ్ కోఆర్డినేటర్



వనపర్తి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతానికి రాష్ట్రంలోని వైఎస్సార్సీపీ యువజన విభాగం కృషి చేయాలని వైఎస్సార్ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ గడ్డం హిందూజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరా బాదులోని లోటస్ పాండు లోని రాష్ట్ర కార్యాలయంలో వైఎస్సార్ తెలం గాణ పార్టీ రాష్ట్ర యువజన విభాగం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యువజన అధ్యక్షులు బొడ్డుపల్లి సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పార్టీ అధినేత్రి వై.ఎస్ షర్మిల ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీగ్రామీణ, మండలం, పట్టణాలలో బలోపేతానికి పనిచే యాలని పిలుపునిచ్చారు.సమావేశంలో 33 జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పరిశ్రమలలో యువకులు రాణించాలి



కొత్తకోట : సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో యువకులు రాణించాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ యాదగిరి అన్నారు.శుక్రవారంకొత్తకోటలో సత్యశోధకు సమాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో సూక్ష్మ,చిన్న , మధ్యతరహా పరిశ్రమల వ్యవస్థాపక అవగాహన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ సురేష్, హార్టీకల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శంకర్ స్వామి, నేషనల్ గ్రీన్ కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ ఐ.సుదర్శన్ రావు, క్రమశక్తి అవార్డు గ్రహీత ఎస్. ఆర్. ప్రేమయ్యలు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మహబూబ్నగర్, గద్వాల, వనపర్తి మోజర్ల కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు ఉచిత పౌష్టికాహంర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా ఆహాంర , గుడ్లు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్, రంజిత్ కు మార్ ,ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రోజూ కేసీఆర్ జన్మదినమే

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ఘణపురం బ్రాంచ్ కెనాల్ ప్రారంభం
- 25 వేల ఎకరాలకు సాగునీరు విడుదల

వనపర్తి : రాష్ట్రంలోని రైతులకు తెచ్చిన పథకాల రూపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ప్రతిరోజూ ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సంధర్భంగా 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఘణపురం బ్రాంచ్ కెనాల్ 14 కిలోమీటర్ వద్ద వయోడెక్ట్ పనులు పూర్తి చేసి షాపూర్, మానాజీపేట, కందూరు, ఉప్పరిపల్లి, అడ్డాకులకు సాగునీరు అందించే కాలువకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి శు క్రవారం పూజలు చేశారు. కేసీఆర్ పుట్టిన రోజు సంధర్భంగా రైతులతో కలిసి కేక్ కట్ చేసి, స్వయంగా వడ్డించి, రైతులతో కలిసి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు కష్టంలో లీనమై , రైతు కష్టం నుంచి బయట పడేందుకు గొప్ప గొప్ప పథకాలు తెచ్చిన నాయకుడు దేశంలో ఎవరూ లేరని చెప్పారు. తాగే నీళ్లలో, పొలాలాలో పారే నీళ్లలో, పండే పంటలో, ధాన్యం కల్లాలలో పంటను అమ్మితే ఖాతాలో పడే డబ్బులో కేసీఆర్ ను చూస్తున్నారన్నారు. ప్రతి పథకం, ప్రతి పని, ప్రతి ఫలితంలో కేసీఆర్ కనిపిస్తారన్నారు. కొందరిపుట్టుక చరిత్రలో శాశ్వతంగా నిలబడు తుందన్నారు. పట్టుబట్టి అసాధ్యమన్న తెలంగాణను కేసీఆర్ సుసాధ్యం చేశారన్నారు. వనపర్తి సాగునీళ్ల కోసం ఎంతో కష్టపడ్డాం.. ముఖ్యమంత్రిని ఒప్పించి, మెప్పించి సాగునీళ్లు తీసుకొచ్చామని తెలిపారు. పెద్దమందడి, ఘణపురం కాల్వల ద్వారా 75 వేల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు. 25 టీఎంసీల కేటాయింపును 40 టీఎంసీలకు పెంచి సాగునీటిని సాధించామన్నారు. పండే పంటను, పారే నీళ్లను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. వనపర్తి ప్రాంతానికి సాగు నీళ్లు సాధించేందుకు సహకరించిన అందరికీ మంత్రి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఘనపూర్ బీఆర్ఎస్ మండల నాయకులు, సాగునీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





మొక్కలను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్ర మంలో భాగంగా నాటిన మొక్కలను నరి కిన రియల్ ఎస్టేట్ వ్యాపారు లపై కఠిన చర్యలు తీసుకో వా లని గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల గతంలో నాటిన హరితహారం మొక్కలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపా రులు నరికివేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ మాట్లా డారు.ఏపుగా పెరిగిన హరితహారం చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవి కాలంలో పశు పక్షా దులు, మను షులు చెట్ల నీడను ఆశ్రయించి ఎండవేడి నుంచి ఉపశమనం పొందుతారని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఏ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు



ఆత్మకూరు : విద్యుత్, నీటి సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశపు హాల్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి మండల పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షత వహిం చారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించి సమీ క్ష సమావేశం జరిగింది. మొదట విద్యుత్ శాఖ పై సమస్యలు బాలకృష్ణాపూర్ సర్పంచ్ తుకారం నాయ క్, కతేపల్లి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి కరెంటు సక్ర మంగా ఇవ్వడం లేదని కోతలు విధిస్తారని ప్రస్తా వించారు .ఈ సందర్భంగా కరెంటు ఏఈ నరసింహ మాట్లాడుతూ నేను ఇప్పుడే కొత్తగా వచ్చానని అయితే సిబ్బంది కొరత ఉన్నదరిచ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మిషన్ భగీరథ నీటి విషయంలో ఎంపీటీసీ అనసూయమ్మ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు రావడంలేదని, కట్టెపల్లి సర్పంచ్ అసలే మా గ్రామంలోకి భగీరథ నీళ్లు గత కొంతకాలం రావడంలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు పంపింగ్ మోటర్లు నీరు తోడే ప్రాంతంలో నీటితో పాటు బురద రావ డంతో మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. త్వర లోనే సమస్యను పరిష్కరించి నిరంతరం నీటి సరఫ రాకు కృషి చేస్తామని తెలిపారు.వైద్యశాలలు ప్రసూతి సంఖ్య పెంచాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ శాఖపై సమక్ష నిర్వహిస్తుండగా అంతలోనే ఎంపీడీవో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృశ్య మిగతా శాఖల సమీక్ష సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటీశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, తాహసీల్దార్ సింధుజ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,సిం గల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం : మాజీ మంత్రి

పెబ్బేరు : అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని మాజీ మంత్రి జీ చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు పెబ్బేరు పురపాలక కేంద్రం లో జరుగుతున్నటువంటి పాదయాత్రలో చిన్నారెడ్డి పాల్గొని మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల మోసాలను ప్ర జలకు వివరించాలన్నారు. గతంలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలను ప్రజలకు చేరవే యాలన్నారు. పాదయాత్ర కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపా ధ్యక్షులు చెరుకు సుధాకర్ టీపీసీసీ ఉపా ధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు కిరణ్‌సిద్దేశ్వర్, జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు రాజేంద్రప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కారు పాకుల వెంకట్రాములు, వెంకటేష్‌సాగర్, వెంకటరత్నం నాయు డు, రాముడు, రాములు యాదవ్, జహంగీర్, హాత్ సే హాత్ జోడో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జిరణధీర్ రెడ్డి,రంజిత్ కుమార్, ఆశన్న పాల్గొన్నారు.

తాహసీల్దార్‌కు వినతి

అమరచింత : జామియా మజీద్ పక్కల ఉన్న పట్టా భూమిని వక్ఫ్‌బోర్డ్ లో మార్చడం సరైన పద్ధతి కాదని పట్టణ జామియా మజీద్ కమిటీ సభ్యులు ఎండీ రఫీ, కాజా, తోఫిక్‌లు అన్నారు. శుక్రవారం ముస్లిం కమిటీ , మైనార్టీల ఆధ్వర్యంలో స్థానిక తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ చాంద్‌పాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జామియా మసీద్‌కు సంబంధించి సర్వేనెంబర్ 6 లో రెండు ఎకరాల 15 గుంటల మజీద్ పక్కల ఉన్న పట్టా భూమిని వక్ఫ్ బోర్డ్ లో రెవెన్యూ అధికా రులు మార్చడం సరైంది కాదన్నారు. మజీద్ పట్టా భూమి మాజీ అధ్యక్షులు హనీఫ్ ఖాన్ పేరు మీద రిజిస్ట్రేషన్ అయిందన్నారు. రైతుబంధు డబ్బులుఆయన ఖాతాలో పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో జామియా మజీద్ కమిటీ సభ్యులు, పాష, ఖాసీం, మా నాన్, అల్తాఫ్, అక్బర్, సద్దాం , మైనుద్దీన్‌లతో పాటు ముస్లింపెద్దలు పాల్గొన్నారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు



కొత్తకోట : పెద్దఎత్తున శివస్వాములు శుక్రవారం శ్రీశైలానికి బయలు దేరారు. కొత్తకోట అంబా భవానీ శంకర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగుడిపూజారి కోటేశ్వరయ్య సాంబ శివుడు, నందయ్య, నాగన్న, బాపిరెడ్డి, కే శ్రీనివాస్, జీ మద్దిగట్ల శాంతిరెడ్డి, రాఘవరెడ్డి,దేవేందర్‌గౌడ్,కుమార్‌యాదవ్,వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్‌యాదవ్, నరసింహారెడ్డి,రఘుగౌడు,రాజేష్, రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కండక్టర్ నిజాయితీ



వీపనగండ్ల : బొల్లారం నుంచి కర్నూలు వెళుతున్న కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ 241 నెంబర్ గల బస్సులో వీపనగండ్ల మండలం కల్వరాళ్ల గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి ఎక్కి తన 25 వేల సెల్ఫోన్ బస్సులో మర్చిపో యాడు.పెబ్బేరులో కండక్టర్ సాయి ఈశ్వర్ సెల్ఫోన్‌ను గుర్తించి అప్పటికే ప్రయా ణికుడు హైదరాబాద్ వెళ్తూ భూత్పూర్ దాటి వెళ్లిపోవడంతో ఫోన్ నెం బర్ వివరా లు తెలుసుకొని ప్రయాణికునికి సమా చారం చేరవేశారు. దీంతో ప్రయాణికుడు తిరిగివచ్చి పెబ్బేర్ ఆర్టీసీ బస్టాండ్‌లో కంట్రోలర్ కండక్టర్ సాయి ఈశ్వర్ బాలకృష్ణరెడ్డికి సెల్ ఫోను అందించారు. ప్రయాణికులు, డ్రైవర్లు కండక్టర్‌ను అభినందించారు.

ఆలయ అభివృద్ధికి 25వేలు విరాళం..



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామ సమీపంలోని చెన్నయ్య గుట్ట పై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం మాధారం గ్రామ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి శుక్రవారం రూ. 25వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, సూరి, బొమ్మరాసి పల్లి మాజీ సర్పంచ్ పెంటయ్య, నాయకులు వెంకటేశ్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ- బిజినేపల్లి



తెలంగాణ ఉద్యమ ఐక్యవేదిక ద్వారా రాష్ట్రస్థాయి నంది అవార్డు అందుకున్న మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కవి గాయకులు ఉద్యమకారుడు ఎండీ జహంగీర్‌ను ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

శోభాయాత్రకు అనుమతి ఇవ్వాలని వినతి

కల్వకుర్తి: పట్టణంలో ఈ నెల 19న నిర్వహించే ఛత్రపతి శివాజీ శోభాయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఛత్రపతి శివాజీ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు పురం శేఖర్ రెడ్డి శుక్రవారం స్థానిక ఎస్సై రమేష్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. పై అధికారులతో మాట్లాడి అనుమతి విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతుయాదవ్, వివేకానంద, చందు, నరసింహ రాజేష్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి..



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిషోర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పార్వతి పరమేశ్వరుల కల్యాణం సందర్భంగా శుక్రవారం ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు పంచామృతలతో అభిషేకంచేసి పార్వతి పరమేశ్వరులను పెళ్లికు మార్తెను, పెళ్లికుమారుని చేసి మంగళస్నానాలు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, కర్నాటి నారాయణ, వనం వేణు, గుజ్జరి నర్సింహ, గుర్రం దశరథం, శకుంతల, శ్రావణి, నిర్మల, హైమావతి, సరిత పాల్గొన్నారు.

మార్కెటింగ్ పై మెలకువలను నేర్చుకోవాలి

- డాక్టర్ సంఘీరాల

నవతెలంగాణ -బిజినేపల్లి

గ్రామాల్లోని సొసైటీలో సభ్యులు చేపలను ఉత్పత్తి చేయడంతోపాటు వాటిని ఏ విధంగా మార్కెటింగ్ చేసుకొని అభివృద్ధి చెందాలో మెలకువలను నేర్చుకోవాలని డాక్టర్ సంఘీరాల సొసైటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మల్లికార్జున కమ్యూనిటీ భవనంలో సంఘ లావాదేవీలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని మత్స్యకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంఘం లావాదేవీలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చేపలను మరింత చేరువ చేసేందుకు చేపలలో వివిధరకాల వంటకాలపై శిక్షణకలిగి చేపల బిర్యానీ వంటి వాటి ద్వారా మత్స్యకారులు మరింత లబ్ధి పొందేందుకు కృషిచేయాలని సూచించారు. సంఘంలోనే తీర్మానాలు పొదుపు జమవంటి వాటిపై అధ్యక్ష కార్యదర్శులు సంఘం సభ్యులు అవగాహన కలిగి ఉండి పకడ్బందీగా తీర్మానాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడు లక్ష్మప్ప, మత్స్యకార సంఘం మండలాధ్యక్షుడు అల్లోజి, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

నవ తెలంగాణ -కందనూలు

మండల పరిధిలోని పెద్దముద్దునూరు పాఠశాలలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్యాన్లను వాసవీ క్లబ్ పూర్వపు కో-శాధికారి అర్థం సాయి కృష్ణ దాతృత్వంతో వితరణ చేసినట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి జ్యోతిరమణ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ కో-శాధికారి పోలరవికుమార్, ఆవోపజిల్లా నాయకులు కందూరి బాలరాజ్, క్లాస్మేట్‌క్లబ్ నాయకులు దర్శి రాజయ్య, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

నవతెలంగాణ -కందనూలు

సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలతో నూతనంగా నియమించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులతో కలిసి నాగర్ కర్నూలు సీనియర్ సివిల్ జడ్జిసబిత శుక్రవారం జిల్లా జైలును సందర్శించి ఖైదీలతో వారిహక్కుల గురించి సంభాషించారు. కారాగారంలోని ఖైదీలు ఏదైనా కేసులోబెయిల్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు వారి ఆర్థికస్థితి, అక్షరాస్యత ఆధారంగా వివక్ష చూపకూడదని పరిస్థితిని బట్టి కొన్ని కఠినమైన షరతులను సడలించడానికి చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సర్వీసెస్ సెల్ న్యాయవాదులు కృషి చేయాలని ఆమె తెలిపారు. జైలును సందర్శించి మౌళిక వసతులు, ఆరోగ్య సేవలు, అందిస్తున్న ఆహారం, వాష్‌రూమ్‌లలో పరిశుభ్రతతో సహా వారి వసతి నాణ్యతను పరిశీలించారు. ఆమెతోపాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రధాన న్యాయవాది మధుసూదన్‌రావు, సహాయ న్యాయవాది శ్రీరామ్, ఆర్యన్, జైలర్ కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

కోడేరు: మండల పరిధిలోని పసుపుల గ్రామానికి చెందిన పుట్ట రవికుమార్ తండ్రి బాలయ్య (32) గత చాలా రోజుల నుంచి కడుపు నొప్పి సమస్యతో బాధపడుతూ.. చాలాసార్లు ఆస్పత్రులలో చూపించిన నొప్పితగ్గలేదు. దీం తో శుక్రవారం ఉదయం పసుపుల గ్రామ శివారులోని తన యొక్క మామిడి తోటకి నీళ్ల కట్టడానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి తనపొలానికి వెళ్లి కడు పునొప్పి భరించలేక పురుగుల మందు తాగి మృతిచెందాడు. భార్య రజిత పొలం వద్దకు వెళ్లి చూడగా భర్త మరణించినట్లు గుర్తించింది. భార్య పుట్ట రజిత ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తిమ్మాజీపేట: ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ మైనుద్దీన్ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ ఆదేశానుసారం స్థానిక ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని ఏంరా నాయక్ తండాలో శుక్రవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురి అయినచో 1930 కు 24 గంటల్లోపు కాల్ చేసి ఫిర్యాదు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలస్వామి శరత్ హెూంగార్డ్ కుమార్ ఉన్నారు.

సామూహిక చిత్రపటం ద్వారా వనరులపై అవగాహన

తిమ్మాజీపేట: మండలంలోని ఆవంచలో కెవికె పాలెం రావేప్ విద్యార్థులు గ్రామ సామూహిక పటంతో వనరుల పటం నేలరకాలు నీటి పారుదల వనరుల చిత్రపటం వేసి గ్రామస్తులకు వివరించారు. వ్యవసాయ కాలానుగున పట్టిక మ్యాట్రిక్స్ రాకింగ్ అంశాలను వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ శైల డాక్టర్ లావణ్య, మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్, పవిత్ర, భవ్య, హారిక, శ్రీ సంధ్య, వెంకట్‌రెడ్డి, రాములు తదితరులు ఉన్నారు.

నాసిరకమైన భోజనం వడ్డిస్తే చర్యలు తప్పవు

- డీఈవో గోవిందరాజులు

కల్వకుర్తి టౌన్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులకు నాసిరకమైన భోజనాలు వడ్డిస్తే నిర్వాహకులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులపై కఠినచర్యలు తప్పవని డీఈవోగోవిందరాజులు హెచ్చరించారు. మండలంలోని తాండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనం వికటించి పదిమంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న డీఈవో శుక్రవారం పాఠశాలను సందర్శించారు. ఈ సం ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కసుర్‌నాయక్ నిర్లక్ష్యంతో పాటు వంట సిబ్బంది నిర్లక్ష్యం గుర్తించిన డీఈవో వంటచేసే వారిని తొలగించి వారిస్థానంలో కొత్తవారిని నియమించారు. ప్రధానోపాధ్యాయుడికి మెమో జారీచేశారు. జిల్లాలో ఎక్కడైనా మధ్యాహ్న భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఫిర్యాదులు అందజేయాలని వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఎంఈవో బాసునాయక్ తదితరులున్నారు.



ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కల్వకుర్తిలో..



తెలకపల్లిలో..

నవతెలంగాణ- కల్వకుర్తి

పట్టణంలోని మహబూబ్నగర్‌చౌరస్తాలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్‌చైర్మన్ సత్యం, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్ పాల్గొని కేక్‌కట్ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలో ఆయా గ్రామాల్లో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగి విజయ్ దంపతులు విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంపాల శివ, వెంకటేష్, శ్యాము ముల్గర పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన మహాభాగ్యుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేనేపల్లి అరుణ, అధ్యక్షులు బండపల్లి వెంకటయ్య, సర్పంచ్ శివశంకర్, నాయకులు చుక్కారెడ్డి, సుల్తాన్,పాల్గొన్నారు.

వంగూరు: మండలంలోని శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఎంపీపీ భీమమ్మ తెలిపారు. శుక్రవారం దిండి,చింతపల్లిలో కేక్‌కట్ చేసి వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తినిసరిత, ఎంపీటీసీ సాయిలు, లాలుయాదవ్, రవీందర్‌రెడ్డి, సైదులు, డాక్టర్లు సీహెచ్‌వో తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండలంలోని నెహ్రూ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాణసంచా పేల్చి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మండల రైతుబంధు మండలాధ్యక్షుడు జి మాధవరెడ్డి, టౌన్ అధ్యక్షుడు బి సత్యం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే లక్ష్మారెడ్డి, మాకం వెంకటేశ్వర్లు, సుందర్‌రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, యాదవ జాగృతి సేన నాయకుడు యాపట్ల శేఖర్ యాదవ్, దళిత నాయకుడు కురుమయ్య, యాపచెట్టులాలు, యూత్ అధ్యక్షులు మిద్దె రాజు, కృష్ణ, వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అచ్చంపేట రూరల్: సాయినగర్ కాలనీలో రెండోవార్డు కౌన్సిలర్ శ్రీమతి సుంకరి నిర్మల బాలరాజు శుక్రవారం సీఎంకేసీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాడు తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన మహాభాగ్యుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రూ. 15 లక్షల ప్రమాద బీమా అందజేత..

ఊరుకొండ: హెరిటేజ్ డైరీలో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు రూ. 15.15 లక్షల చెక్కును మృతుడి భార్య పిల్లలకు హెరిటేజ్ కంపెనీ యాజమాన్యం శుక్రవారం అందజేశారు. మాదారంలో హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో ప్రమాద బీమా చెక్కు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హైదరాబాద్ రీజియన్ హెడ్ సర్వోత్తం రెడ్డి, ఏరియా మేనేజర్ వెంకటేష్, మిడ్జిల్ ప్లాంట్ మేనేజర్ స్వామిగౌడ్‌లు హాజరై చెక్కును అందజేశారు. మాదారం గ్రామానికి చెందిన చెదురుపల్లి బాలగౌడ్(30) వృత్తిరీత్యా హెరిటేజ్ డైరీలో ఆటో డ్రైవర్‌గా పని చేసేవాడు. అకస్మాత్తుగా 2022 జనవరి 18న ఆటోయాక్సిడెంట్ కావడంతో ప్రమాదంలో చనిపోయారు. అందుకుగాను హెరిటేజ్ డైరీ ఈ యొక్క ప్రమాద బీమా మొత్తం రూ. 15 లక్షల 15వేలు నామిని భార్య పిల్లలకు పంపిణీచేశారు. అదేవిధంగా హెరి టేజ్ డైరీలో పాలు పోసే ప్రతి పాడి రైతులకు ఉచిత రూ. 2 లక్షల ప్రమాద భీమా సౌకర్యం, సబ్సిడీ ద్వారా దాన, క్యాల్షియం, మినరల్స్, పాడిపశువులకు సబ్సిడీ ద్వారా ప్రమాద భీమా, పాడి రైతులకు ఆవుల కొనుగోలు రుణాలు కల్పిస్తుందని, పాడి రైతులు సదవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రంలో సర్పంచ్ నిఖిల్ రెడ్డి, వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి, ఉప సర్పంచ్ హుస్సేన్, మాదారం హెరిటేజ్ డైరీ ఏజెంట్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సూపర్వైసోర్ కార్తీక్, పాడిరైతులు తిరుపతిరెడ్డి, శివ, గణేష్, యాదయ్య, రాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



తొలి మెట్టు అమలుతీరును పరిశీలించిన రాష్ట్ర పర్యవేక్షణ బృందం

నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని తుమ్మన్‌పేట, కొండారెడ్డిపల్లి, బల్మూర్ ప్రాథమికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం తొలిమెట్టు రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్, జగదీశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రార్ధన మొదలు మధ్యాహ్న భోజనాల వరకు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను రూపొందించారు. ప్రాథమిక స్థాయిలో తొలి మెట్టు ఉన్నత పాఠశాలల్లో పాఠ్య ప్రణాళికలు, వార్షికల సంస్థాగత ప్రణాళిక, తొలి మెట్టుతో సాధించిన ప్రగతి తరగతివారి, సబ్జెక్ట్ వారి బోధనాభ్యసన స్థితిగతులను పరిశీలించారు.పదోతరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో స్నాక్స్‌ను అందించాలని, అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులుతో కలిసి పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రంలో అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల, మండలాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తొలిమెట్టు కార్యక్రమం అమల విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈవో



గోవిందరాజులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి చదవడం రాయడంతోపాటు తరగతి వారీగా సామర్థ్యాలు రావాలని అందుకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికా రాజశేఖర్‌రావు, మండలవిద్యాశాఖ అధికారి రామారావు, రాష్ట్రస్థాయి బృందం సభ్యులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, తొలిమెట్టు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చెంచుల జాతరకు తాగు నీరు సరఫరా

నవ తెలంగాణ -అచ్చంపేట

నల్లమల్ల దట్టమైన అడవిలో ప్రతి ఏడాది శివరాత్రి పురస్కరించుకొని భౌరాపూర్ పెంటలో చెంచుకు ఘనంగా జాతర నిర్వహించుకుంటారు. ఈనెల 18,19. తేది లలో రెండు రోజులు శివ పార్వతుల కళ్యాణం ఉత్స వంగా జరుపుతారు. ఈ జాతరకు (ఆర్ డబ్ల్యూ ఎస్) గ్రామీణ తాగునీటి స రఫరా, పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో జాతరకు వస్తున్న భక్తులకు, ప్రజ లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా చేసేందుకు కృషి చేస్తు న్నామని డీఈ హేమలత తెలిపారు. శుక్రవారం నీటి ట్యాంకర్లు నిర్వహణ, ఏర్పాటు చేసిన వసతులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుబాబు, బలరాం నాయక్, తదితరులు ఉన్నారు.



ఘనంగా స్వయం పాలన దినోత్సవం

తెలకపల్లి :మండల పరిధిలోని పెద్దపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. తమ తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించించారు. బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మురళీ, మనోహరా చార్యులు, ఉపాధ్యాయులు బచ్చన్న, శ్రీనివాసులు, చాంద్ పాషా, మల్లేష్ గౌడ్, శేఖరయ్య, భాస్కర్ బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో :

బల్మూరు : మండల పరిధిలోని అనంతవరం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్‌ఎంగా శివ, జిల్లా విద్యాధికారిగా బి. మహేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా మణిదీప్, ఎంఈవోగా బంగారి, డీఈవోగా కార్తీక్ వ్యవహరించి తోటి ఉపాధ్యాయులకు పాఠాలు భోదించారు. అనంతరం బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం తెలిపారు. ఈ కా ర్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, సర్పంచ్ సహ దేవుడు, ఉప సర్పంచ్ శ్రీరాములు, పాఠశాల కమిటీచైర్మన్ రాములు, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు మరియమ్మ, జయమ్మ, గౌతమి, కవిత, సరస్వతమ్మ, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంగూరు: మండలంలోని తుమ్మలపల్లి పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తెలిపారు. విద్యార్థులే.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, దస్రు, లక్ష్మీబాయి, మమత, పాఠశాల చైర్మన్ రఘుపతిరెడ్డి, విష్ణు, అంజమ్మ దశరథం, నిరంజన్‌గౌడ్, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బల్మూరులో..



వంగూరులో

ప్రజాధనానికి రక్షణ జర్నలిస్టులు



నవతెలంగాణ- అచ్చంపేట

ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా ప్రజాధనాన్ని ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని నిక్కచ్చిగా జర్నలిస్టులు కృషి చేస్తారని, పత్రికలు ప్రజలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నవతెలంగాణ జనరల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగావచ్చారు. సమావేశం అనంతరం వార్త సేకరణలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైన ఊరుకొండపేట విలేకరి గువ్వవరప్రసాద్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రతినిధి పరిపూర్ణం, నవతెలంగాణ విలేకరులు పరమేశ్వర్, కాలూరి శ్రీను, శ్రీశైలం, రమేష్, రవి, నారాయణ రావు, పరుశరాములు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు లక్పతి, రమేష్ ఉన్నారు.

కేంద్ర సహకారంతోనే గ్రామాలాభివృద్ధి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

కేంద్రప్రభుత్వం పంచాయతీలకు నేరుగా సహాయం అందించడం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డిసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం" ప్రజాగోషా బీజేపీ భరోసా" కార్నర్ సమావేశం శక్తి కేంద్ర ఇన్చార్జి కేవీ రమణారెడ్డి అధ్యక్షతన మండలంలోని చిన్నముద్దునూరు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆయన అతిథిగా మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం పేదలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామస్థాయిలో ఇంటింటికీ ప్రతికార్యకర్త తెలియ జేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గన్నోజు నరేంద్రచారి, సీనియర్ నాయకులు కొండనాగేష్, ప్రధాన కార్యదర్శి బాబు సాగర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గోపాస్ చందు, బీజేవైఎం మండల అధ్యక్షుడు అతినారపు వెంకటేష్, భూత అధ్యక్షుడు శివ, మండల సోషల్ మీడియా కన్వీనర్ నరేష్, సత్యం, కుర్మయ్య,ఈశ్వర్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద డబ్బులు వసూలుచేస్తే ఆందోళన చేస్తాం: శివసేన రాష్ట్ర అధ్యక్షుడు



అచ్చంపేట రూరల్ : శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బౌరాపూర్ జాతరకు వెళ్లే వాహనాల వద్ద డబ్బులు వసూలు చేయడానికి జిల్లా అటవీశాఖ అధికారులు ప్రకటన చేయడాన్ని ఖండిస్తున్నామని శివసేన రాష్ట్ర అధ్యక్షుడు శింకారు శివాజీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా డీఎఫ్‌వో, ఐఎఫ్ఎస్ రోహిత్‌రెడ్డి గోపిడి కార్యాలయంలో డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బౌరాపూర్ జాతరకు వెళ్లే భక్తుల వాహనాల వద్ద డబ్బులు వసూలు చేయడం ఆపాలని విజ్ఞప్తి చేశారు. శివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బౌరాపూర్ జాతరకు వెళ్లేవాహనాల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రకటన జారిచేసిన సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బౌరాపూర్ జాతరకు వాహనాలలో వెళ్లే భక్తుల దగ్గర ద్విచక్ర వాహనానికి 40, ఆటోకు 300, ట్రాక్టర్కు 400, కారుకు 500 భక్తుల వద్ద డబ్బులు వసూలు చేసే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటికే ఉమామహేశ్వరం, మద్దిమడుగు ఆలయాలకు వెళ్లే రహదారులలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టులను ఎత్తి వెయ్యకుండా ప్రతీరోజూ డబ్బులు వసూలు చేస్తూనే ఉన్నారని మండిపడారు. బౌరాపూర్ జాతరకు వెళ్లే వాహనాల వద్ద డబ్బులు వసూలు చేస్తే ఊరుకోమని స్పష్టంచేశారు. చెక్ పోస్టులను పెట్టి ఎక్కడ డబ్బులు అడిగినా, తీసుకున్న ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కా ర్యక్రమంలో యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వినోద్, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు మారుతీ, యువసేన జిల్లా అధ్యక్షులు విష్ణు, జిల్లా ప్రదాన కార్యద ర్శి సాయి, నియోజకవర్గ అధ్యక్షుడు అఖిల్ ఉన్నారు.

అమరగిరిలో సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ- కొల్లాపూర్

మండలంలోని అమరగిరిలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. అమరగిరిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా చెంచు వాసులతో ముచ్చటిస్తూ వివిధ సమస్యలు గ్రామంలో ఉన్నాయని తమ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన సమస్యలు అధికారుల దృష్టికి తేవాలని గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ గ్రామాన్ని పర్యావేక్షిస్తూ కొన్ని సమస్యలు గ్రామంలో చెంచువాసులు గతనాలుగు సంవత్సరాల నుంచి విద్యుత్ దీపాలు లేవని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ట్రాన్స్‌పార్మర్ రక్షణ లేకుండా ఉందని ఆన్‌ఆఫ్ లేదని చెంచుగిరిజనులు తమ ఆవేదన వ్యక్తంచేస్తూ.. అధికారులకు సమాచారం ఇవ్వాలన్న ఫోన్‌సౌకర్యం కలవక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా నదిలో ఉన్న బోరు పైప్ లైన్లు వేయాలని పలుమార్లు అధికారుల దృష్టిలో పెట్టిన పట్టించుకోవడంలేదని కరెంటు సౌకర్యం వీధి దీపాలు లేకపోతే రాత్రి వేళలో విష సర్పాలు సంచరిస్తూ రోడ్లపైకి వస్తున్నాయని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చెంచు కుటుంబాలకు సందర్శించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిప్పయ్య నిమ్మల, దేవమ్మ, పరిమళ, కురుమయ్య బర్మాల రేణు, నిమ్మల, చెన్నమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అసమర్థత వల్లే నియోజకవర్గం అభివృద్ధి చెందలేదు: జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు

కల్వకుర్తి: ఎమ్మెల్యే జైపాల్‌యా దవ్ అసమర్థత వల్లే నియోజ కవర్గ అభివృద్ధి విషయంలో అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి విమర్శించారు. శుక్రవారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తీరుపై నిప్పులు జరిగారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఏసీడీఎఫ్ నిధులు రూ.11 కోట్లు మంజూరు అయితే కేవలం మూడు కోట్ల మాత్రమే ఖర్చు చేశారని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో ఏమీ ఉండదని ఎద్దేవా చేశారు. జైపాల్‌యాదవ్ సొంత గ్రా మం కడ్తాల్ మండలం చెల్లంపల్లిలో 2015లో వందపక్కా ఇల్లు నిర్మాణానికి మంత్రుల చేత శంకుస్థాపనలు చేయించి దాదాపు 8సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టలేదని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్ని కలలో జైపాల్‌యాదవ్‌కు నియో జకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణగౌడ్, దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్, ఎంపీటీసీ నర్సిరెడ్డి, సురేందర్‌గౌడ్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఇరుముడిలో సర్పంచ్ ప్రత్యేక పూజలు..

ఊరుకొండ : మండల పరిధిలోని శివాలయంలో శుక్రవారం నిర్వహించిన శివస్వాముల ఇరుముడిలో గ్రామ సర్పంచ్ దండోద్కర్ అనితనాగోజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శివస్వాముల ఆశీర్వాదం తీసుకొని వారు శ్రీశైలం పోవడానికి దారి ప్రయాణ ఖర్చుల నిమిత్తం 5వేల ఆర్థిక సాయం అందజేశారు.శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
శనివారం 18 ఫిబ్రవరి 2023

వేసవిలో తాగునీటి ఇబ్బందులు రావొద్దు: కలెక్టర్



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ తన చాంబర్లో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవికాలంలో జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అంతరాయాలు లేని తాగునీటి సరఫరా కోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పేట జిల్లాలోని అన్ని గృహాలకు విద్యాసంస్థలకు నిరాటంకంగా తాగునీరు సరఫరా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఉన్న పంపులు మోటార్ల వ్యవస్థలో సాంకేతిక లోపాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పైప్ లైన్ లో ఎక్కడ లీకేజీలు ఏర్పడితే వెంటనే రిపేర్ చేసి జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ. 50వేల విరాళం



నవ తెలంగాణ-మరికల్

మండల పరిధిలోని ఎగ్లాస్పూర్‌లో శివాలయ ఆలయ అభివృద్ధికోసం సీఎం కేసీఆర్ సందర్భంగా శుక్రవారం ఎక్లాస్పూర్‌లోని శివాలయంలో నర్వ పీఏపీ ఎస్‌చైర్మన్ బంగ్లలక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జన్మదినం సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 50వేలు ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమములో ఎక్లాస్పూర్ సర్పంచ్ పద్మమ్మచింతలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బుచ్చన్న, సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు రాయప్ప, మాధవరెడ్డి, మాదాసి కుర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి మల్లేష్, ఆంజనేయులు, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

21న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ- ధరూర్

పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సబ్సిడీ విడుదల చేయాలని దళిత బంధును ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు మారెన్న, కార్యదర్శి రాజు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు కింద రూ.10 లక్షలు ఇవ్వాలని, డబుల్‌బెడ్రూం ఇండ్లు నిరుపేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, వెంకటస్వామి, ఆంజనేయులు, సవరన్న, కరెప్పా, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - ధరూర్

బీసీ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌కి శుక్రవారం విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని, హాస్టల్లో సమయపాలన పాటించడంలేదని, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖఅధికారి హాస్టల్లోను సందర్శించక పోవడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. జిల్లాస్థాయి అధికారులు హాస్టళ్లను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, జమ్మిచెడు కార్తీక్, కోళ్ల గంజిపేట అంజి పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పగడాల చిన్నయ్య , వైసు ఎంపీపీ దీపిక లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గంట్రావుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ పగడాల చిన్నయ్య వైస్ వైస్ ఎంపీపీ దీపికా లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని అంధత్వానికి గురైన వారికి ,బీద ప్రజలకు , అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడం, ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం అలాగే కంటి అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందనీ ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకినేని లక్ష్మణరావు, గ్రామ సెక్రెటరీ రాజు ,కారోబార్ శ్రీనివాసులు ఆచారి ,వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పథకం

నవతెలంగాణ -అచ్చంపేట

హర్యానా రాష్ట్రంలో కురుక్షేత్ర ద్రోణాచార్య స్టేడియంలో జరుగుతున్న 4.వ జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా క్రీడాకారుడు రాందాస్ నాయక్ మొదటి స్థానం సాధించారని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ తెలిపారు. 35 సంవత్సరాల పైబడిన విభాగం 5.కిలోమీటర్ల వాకింగ్ పోటీలలో జాతీయ స్థాయి పోటీలలో బంగారు పతకం సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. బంగారు పతకం సాధించిన క్రీడాకారున్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సింహ, వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి సుభాషిణి,రాజన్ గౌడ్, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు అభినందించారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని నడిగడ్డ గ్రామ సమీపంలోని గుట్టెనికి రామగిరిలోని శివాలయం వద్ద శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాల సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం అశేష జనవాహిని మధ్య కనుల పండువగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, వార్డు సభ్యులు, వేద పండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

వెల్దండ: కల్వకుర్తి నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్‌ను విస్తృత పరిచే దిశగా గ్రామీణ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సిద్ధంకావాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు,రాష్ట్ర అధికార ప్రతినిధి,చంద్రకాంత్ రెడ్డి,తక్కళ్ళపల్లి శేఖర్,పుస్తకాల రాహుల్, నాగర్ కర్నూల్, రంగా రెడ్డి జిల్లాల అధ్యక్షులు కొడిదెల రాము, రవికాంత్ గౌడ్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు అనిల్ గౌడ్ నేతృత్వంలో యువజన కాంగ్రెస్ తాలుకా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్ జోడో స్ఫూర్తితో యూత్‌జోడో -బూత్‌జోడో కార్యక్రమంతో ప్రతి బూత్‌లో క్రమశిక్షణ గల కార్యకర్తలను గుర్తించి 5మంది చొప్పున ఎంపిక చేపట్టి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమేలక్ష్యంగా నిరంతరం పనిచేసేందుకు సైనికులను సిద్ధం చేయాలని వారు తెలిపారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల అనాలోచిత, అప్రజాస్వామిక పాలనను ప్రజలకు వివరించి మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలను గద్దెదింపే వరకు విశ్రమించకుండా రాజీలేని పోరాటాలకు యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ వివిధ మండల అధ్యక్షులు దళపతి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, వస్పుల శ్రీశైలం,బిస బాలరాజు, జంగయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి, అలీం, మహేష్, కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఆర్ఎస్ఐ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనపై వాహనదారులకు అవగాన నిర్వహించారు. ఆర్ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులతో మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు నెంబర్ ప్లేట్ వేయించుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపొద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా విధించడంతోపాటు జైలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ -ధరూర్

ధరణి సమస్యలను పరిష్కరించేందుకు తాసిల్దార్‌లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం కల్లెక్టరేట్‌లో తాసిల్దార్‌లతో టీఎం33,జీఎల్ఎం మ్యాడ్యూల్స్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. షాదిముబారక్, కల్యాణలక్ష్మి దరఖాస్తులు ఎన్నిపెండింగ్లో ఉన్నాయి వాటిని పూర్తిగా విచారించి పరిష్కరించాలన్నారు. ఆలంపూర్, ధరూర్ మండలాల్లో పెండింగ్లో ఉన్నదరఖాస్తులు పరిష్కరించాలన్నారు. కల్యాణ లక్ష్మి సంబంధించి కులం, ఆదాయం, ఎస్ ఎస్‌సీ సెర్తిఫికేట్లతో మీసేవ సెంటర్లో ద్వారా దరఖాస్తు చేసిన వాటికీ ఆర్ఐలతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిసర్టిఫికేట్‌లు జారిచేయాలన్నారు. వయస్సునిర్ధారణ కోసం దరఖాస్తుదారుల వివరాలు గ్రామాల్లో ఉన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన పత్రాలను చెక్‌చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు ఒక టీం లాగా పనిచేసే సత్ఫలితాలు పొందాలన్నారు. ఆదేవిధంగా పునరావాస కేంద్రాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ నీటిపారుదల, ఇంజనీర్లు, తహసిల్దార్లకు, అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్‌చాంబర్‌లో జిల్లాలోని పునరావాస కేంద్రాలైన ర్యాలంపాడు, నాగర్‌దొడ్డి, అలూరు, చిన్నోని పల్లె సెంటర్లలలో జరిగే పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నెలలో సర్వే పూర్తయిన 30రోజులలో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాలంపాడు గ్రామస్తులతో మాట్లాడి ఫార్మ్ సి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి అప్రూవల్ అయిన లిస్టు పంపించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూమిలో ఇంటి నెంబర్ లేకుండా, ప్రైవేట్ భూమిలో రిజిస్ట్రేషన్ కాకుండగా కట్టుకున్న ఇండ్లకు సంబంధించి పూర్తి సమాచారమివ్వాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 58, 59 ప్రకారం



చేయాల్సిన క్రమబద్ధీకరణ ఫార్మ్ 1పై ఎంపీడీవోలు, తాసిల్దారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ప్రోఫార్మ1ప్రకారం నియోజకవర్గాల వారీగా త్వరిత గతిన సమాచారమివ్వాలని, ప్రభుత్వ భూమిలో ఇంటి నెంబర్ లేకుండా ఉన్న కుటుంబాలు, ప్రైవేట్ భూమి రిజిస్ట్రేషన్ లేకుండా ఎంతమంది కుటుం బాలున్నాయని పూర్తి సమాచారమివ్వాలని ఆదేశించారు. దళితబంధుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి వివరాలు ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. దళితబంధుపై జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. జీవో నెంబర్ 58, 59 ప్రకారం గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల వారీగా త్వరితగతిన పెండింగ్లో ఉన్న దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తిచేసి ఫీల్డ్ వెరిఫికేషన్ వందశాతం పూర్తి కావాలన్నారు. వేసవి కాలం ఉన్నందున అవెన్యూ ప్లాంటేషన్, బృహత్ పల్లె ప్రకృతివనం, నర్సరీలలో వాటరింగ్‌పై దృష్టి సారించాలని ఎంపీడీవో, తాసిల్దారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో రాములు, ఎస్సీకార్పొరేషన్ రమేష్‌బాబు, నీటిపారుదలశాఖ ఎస్ఈ శ్రీనివాసరా వు, రహీముద్దీన్, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- నర్వ

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్మికులతో నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా మూడు నెలల నుండి ఉన్నటువంటి పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. అనంతరం పలు రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రమేష్ కుమార్‌కు



అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు ఎర్రగుంట నర్సింహులు, శివ, వడ్ల రాము పాల్గొన్నారు.

డ్రోన్స్ స్ప్రేపై అవగాహన సదస్సు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని నేరేళ్లపల్లిలో శుక్రవారం పారాదీప్ పాస్పెట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 'డ్రోన్స్ స్ప్రే' పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ వలన ఉపయోగాలు వాడే విధానం పై తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వివరించారు. పిపిఎల్ కంపెనీ జైన్ జనరల్ మేనేజర్ ఫర్ హుస్సేన్ మాట్లాడుతూ డ్రోన్ తో పిచికారి చేయడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మన పొలంలో పిచికారి చేయవచ్చన్నారు. అలాగే డ్రోన్ సాయంతో పురుగు మందులు సిఫార్సు చేయబడిన మోతాదు కన్నా 20-25% తగ్గుతుంది. డ్రోన్ వాడటం వల్లన వ్యవసాయ రంగంలో ఉన్న కూలీల కొరతను అధిగమించవచ్చును. పురుగు మందుల పిచికారి పంట పై ఎటువంటి హెచ్చు తగ్గులు లేకుండా సరి సమానంగా పిచికారి చేస్తుందని తెలిపారు. కంపెనీ యొక్క ఎరువులు అలాగే పురుగు మందులు గురించి వివరించారు. భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యత వాటి యొక్క ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పి పి ఎల్ కంపెనీ మహబూబ్నగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి కే దినేష్ ఎండిఓ ప్రసన్నకుమార్ రఘురాయుడు రైతులు డీలర్లు పాల్గొన్నారు.



ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

సీఎం కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని పేట పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షులు విజయ సాగర్‌ఆధ్వర్యంలో పళ్లవీధిలో అనంత సేన దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. చిన్న పిల్లల అనాథాశ్రమంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ తరపున రూ. 4వేలు ఇచ్చినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వివిధ వార్డు కౌన్సిలర్లు వరలక్ష్మి కథలప్ప, గురు లిం, జొన్నల సుభాష్, సూర్య లక్ష్మి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షులు వేపూరి రాములు, బోయ లక్ష్మణ్, వినోద్, సరాఫ్ నాగరాజు, స్టాంప్ రామ్ రెడ్డి, గట్టు రఘు, కన్నా జగదీష్ పాల్గొన్నారు.

ఇటిక్యాల : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి అని మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మంద జగన్నాథం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండేరులో కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆర్ఎస్ అలంపూర్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి మంద శ్రీనాథ్, వడ్డేపల్లి శ్రీనివాసులు, పల్లెపాడు శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మంద జగన్నాథం హాజరై కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల వివక్ష నుంచి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మలింగారెడ్డి, ప్రహ్లాదరెడ్డి, ఎంపీటీసీ వీరన్న, ఏకాంత్, సత్యరెడ్డి, యోహాన్, ఆంజనేయులు, రఘు, అశోక్, రాములుతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధరూర్ : కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని శక్తి కాంప్లెక్స్ ఆఫీస్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. బండ్ల జ్యోతమ్మ మాట్లాడుతూ.. వివిధ సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కి బీఆర్ఎస్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి చూపు లేని వారికి చూపునివ్వాలని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీకార్యాలయం ఎదుట నేత్రదానశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోనే మొదటిసారిగా గద్వాలలో నేత్రదాన శిబిరాన్నిఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, ఎంపీపీ నిజమమునిషా బేగం, జెడ్పీటీసీ పద్మవెంకటేశ్వర్, ఎంపీటీసీ శివలీల, జాకీర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటే శ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, సర్పంచ్ రఘునాథరెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య మార్కెట్ డైరెక్టర్ కర్రెప్ప, రంగస్వామి, ఇటిక్యాల వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

మల్దకల్: తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని స్వయం భూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి నరేందర్ సర్పంచ్‌యాకోబు వెంకటన్న, నిమ్మకాయల గోవిందు, పూజారి నర్సింహులు, మధు తదితరులు పాల్గొన్నారు.

ఉట్కూర్: సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండలంలోని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయం పూజలు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, సర్పంచ్ సూర్యప్ర కాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, ఉపస ర్పంచ్ హిబాదద్దుల్, రహిమాన్, బీఆర్ ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, నాసిర్‌ఖాన్, జమీర్ అలీ, వెంకటేష్‌గౌడ్, రహీం, పాల్గొన్నారు.

గట్టు: మండలం పరిధిలోని బల్గెరలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతునాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు , ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప ,ఉప సర్పంచ్ హనుమంతు , మాజీ సర్పంచ్ సామేలు, వార్డ్ మెంబర్స్, బజారి, బాసు నాయుడుఈరన్న తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను, బీఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.







వేడుకలలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు సంజీవ్ కుమార్, జడ్పీటిసి విజితా రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, నారాయణ, గోలి మధుసూధన్ రెడ్డి , కార్థు రామ్ , రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు భాస్కర్ రావు , బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ అలీ, సర్పంచ్ లు, దార్ల కుమార్,వెంకటేశ్వర్ రావు, అంజి నాయక్,పత్యా నాయక్, శ్రీను నాయక్ ఎంపీటీసీ రాములు, ఉప సర్పంచ్ లు నరసింహా ముదిరాజ్, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండల కేంద్రంలోని సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు అధ్యక్షులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, దండుఅయ్యప్ప, బారాస గ్రామ అధ్యక్షుడు, వైఎస్ ఎంపీపీ వీణావతి శంకర్, సుధీర్, హనుమంత్ రెడ్డి, డ్రైవర్ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల శ్రేణులు కేక్‌కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవి మండల టీఆర్ఎస్ అధ్యక్షులు గణేష్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, మండల టీఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, మాజీ సర్పంచ్ చెక్కుల నరసింహ, నాగరాజు, మోహన్‌రెడ్డి, రవినాయక్, నరసింహ, రాములు, బొల్లెస్వామి, ఉదయ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.

తిమ్మాజీపేట : మండల కేంద్రంలోని శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రధాన రహదారిపై కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ లీలావతి, నాయకులు రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత, ఉపసర్పంచ్ ఇబ్రహీం, నాయకులు స్వామి, లింగం, వెంకటేష్, తారాసింగ్, రాజేందర్‌రెడ్డి, రమేష్, ఉషనయ్య, కాళ్ళరాజు, శివ, రాములు, శేఖర్, కోటేశ్వర్, హనుమంతు, సల్లావుద్దీన్, రమకాంత్, పరశురాములు తదితరులు ఉన్నారు.

పేటకు నార్కోటిక్ శిక్షణ పొందిన జాగిలం : ఎస్పీ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ శిక్షణా అకాడమీలో మాదకద్రవ్యాల నిర్మూలనకోసం ప్రత్యేకంగా నార్కోటిక్ శిక్షణ పొందిన జాగిలం విక్కీ డాగ్ జిల్లా కేంద్రానికి వచ్చినట్లు హండ్లర్ కానిస్టేబుల్ పరమేష్, అసిస్టెంట్ రవి శుక్రవారం ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లుకు శుక్రవారం రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం వాటిని గుర్తించడానికి పనిచేస్తుందని అన్నారు. అలాగే మందు గుండు సామాగ్రి (డ్రగ్స్ గంజాయి నల్లమందు, కొకైన్) తదితర వాటిని గుర్తించే విధంగా ఎనిమిది నెలలపాటు నార్కోటిక్ శిక్షణ పొంది పేటజిల్లాకు రావడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఎనిమిది నెలల కఠోరశిక్షణ అనంతరం వచ్చిన జాగిలంవిక్కి, కానిస్టేబుల్స్ పరమేష్, రవిలను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హరే కృష్ణయ్య, విక్కీ, కానిస్టేబుల్ పరమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన వాల్మీకులు

నవతెలంగాణ- ధరూర్

సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి సందర్భంగా వాల్మీకి బోయ సోదరులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వాల్మీకులు, ఉద్యోగ సంఘం వాల్మీకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి మిఠాయి తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ బీఎస్‌కేశవ్, జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, కౌన్సిలర్ మురళి, చైర్మన్ వెంకటేష్, ఆలయ కమిటీ డైరెక్టర్ జానకిరాములుపాల్గొన్నారు.

రికార్డులను పరిష్కరించిన పశు శాఖ జిల్లా అధికారి

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని చిన్నపొర్లలో ప్రాథమిక పశువైద్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లా వెటర్నరీ అండ్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో కార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు సలహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి మహదేవ్, వెటర్నరీ అసిస్టెంట్ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యంపై ఎన్టీఆర్ బొమ్మ ముద్రించడం గర్వకారణం

- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల

నవ తెలంగాణ- కందనూలు

టీడీపీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు బొమ్మను రూపాయి 100 వెండి నాణ్యంపై ముద్రించడం చాలా సంతోషకరమని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆర్బీఐ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెండి నాణ్యంపై ఎన్టీఆర్ బొమ్మను ముద్రించడం తెలుగు వారందరికీ ఇది చాలా గర్వకారణమని ఆయన అన్నారు. అన్నగారి శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఈసారైనా భారతరత్న ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ తరపున వారు కోరారు

సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని తెలంగాణ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి సైబర్ నేరాల పై అవగాహన ర్యాలీని శుక్రవారం ప్రారంభించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగి, అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు . ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు సైబర్ నేరాల ప్లే కార్డులను ప్రదర్శిస్తూ సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలను ,సైబర్ నేరాలను ఏలా ఎదుర్కోవాలి అనే విషయాలను రాసి, శ్లోకంలను ఇస్తూ ర్యాలీని వహించారు. ఈ ర్యాలీలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ అకుల్, స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక ఎస్సై రాములు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం..

నవ తెలంగాణ- వెల్దండ

మహాశివరాత్రి సందర్భంగా గుండాలలో అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు జియాగూడ కమేల యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్నజంగయ్యయాదవ్, మండల మహేష్‌యాదవ్ సహకారంతో నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. గత మూడు సంవత్సరం గుండాల బ్రహ్మోత్సవాల సందర్భంగా జియాగూడ కమేల యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ ,మండల మహేష్ యాదవ్‌ల అధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పటు చేశారు. శుక్రవారం జియాగూడ కమేలయాదవ సంఘం అధ్యక్షుడు జంగయ్య యాదవ్, మండల మహేష్ యాదవ్‌లు అన్నదాన ఏర్పాట్లను పరిశీలించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గొరిటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. కలెక్టర్‌గా వై కార్తీక్, ఉప కలెక్టర్‌గా వంశీ, జిల్లా విద్యాధికారిగా శ్రావణి, మండల విద్యాధికారిగా సురేష్, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించితోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జుట్టు ఉత్తరయ్య సూపర్ బృందం విద్యార్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా డీఎన్ఆర్..

నవతెలంగాణ - ఊరుకొండ

బాధిత కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటు ఆర్థిక చేయుతనిస్తున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని మాధారం గ్రామానికి చెందిన ఎరుకలి ము త్యాలమ్మ(55) శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి తక్షణమే స్పందించి రూ.5వేలు ఆర్థికసాయం కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, గణేష్, శ్రీను, షెరీబాబా తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పరిశీలన

కొల్లాపూర్: పట్టణంలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవనం నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాధవరం హనుమంతరావు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. అనంతరం గ్రంథాలయ రికార్డులను పరిశీలించారు. కొల్లాపూర్ పట్టణంలో రూ.40 లక్షల వ్యయంతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికోసం కృషిచేస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధప్రభుత్వ ఉద్యోగాలకోసం సిద్ధమవుతున్ననిరుద్యోగులకు, యువకులకు పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విశ్రాంతఉద్యోగులు, నాయకులు చైర్మన్ మాధవరం హనుమంతరావును కలిశారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్‌చౌరస్తాలో జరిగిన సీఎంకేసీఆర్ జన్మదిన వేడుకలలో చైర్మన్ మాధవరం హనుమంతరావుపాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం సుబ్బయ్య, పురపాలక సంఘం ఏఈ విద్యాసాగర్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగులుపాపాల్‌రావు, రాములు, బిజ్జా దేవదాసు, నాయకులు ఎండీ జాఫర్, రాము తదితరులు పాల్గొన్నారు.